క్లుప్తంగా

ఉమాచంద్రమౌళీశ్వరుడికి విశేష అభిషేకాలు



ఉమాచంద్రమౌళీశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెం లోని ఉమా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం లో సోమవారం పరమేశ్వరుడికి విశేషంగా అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామికి బిల్వపత్రాలతో అభిషేకించారు. ఉమాదేవి అమ్మవారికి కుంకుమపూజలు చేశారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ పలురకాల పుష్పాలతో స్వామికి విశేషంగా అలంకరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రీ యజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న శాంతికుంజ్ హరిద్వారా గాయత్రి, ఫౌండేషన్ పెద్దలు

పరవాడ: సమరసతసేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో లంకెలపాలెం సీతారామ ఆలయం కేంద్రంగా శ్రీ గాయత్రీ మాత యజ్ఞం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యజ్ఞంలో 21 హోమ కుండీలను వినియోగించారు. 84 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉండాలని.. దేశానికి అన్నం పెట్టే రైతు బాగుపడాలని కోరుతూ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో శాంతికుంజ్ హరిద్వారా గాయత్రీ బృంద సభ్యులు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

పరవాడ: గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ట్రస్ట్ చైర్మన్ పి.విజయ్‌కుమార్ కోరారు. తానాం గ్రామంలో సోమవారం 30 మంది నిరుపేదలకు బియ్యం, కంది పప్పు, ఆయిల్ వంటి సరుకులను విజయకుమార్ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి, ప్రతినిధులు కె.వెంకునాయుడు, పైల కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదానం చేస్తున్న బిల్డర్లు

సింహాచలం: జీవీఎంసీ జోన్–8 బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పద్మావతినగర్‌లోని వాసుదేవ ఫంక్షన్ హాల్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రక్తదాన శిబిరం నిర్వహించారు. జోన్‌పరిధిలో ఉన్న బిల్డర్లతో పాటు వారి కుటుంబ సభ్యులు, వర్కర్లు కలిపి 80 మంది రక్తదానం చేశారు. నగరంలోని రోటరీ బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రమణయ్య, ఉపాధ్యక్షుడు ఎస్.రామరాజు, కార్యదర్శి ఎల్.శ్రీనివాసరావు, కోశాధికారి సతీష్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన నేడు

డాబాగార్డెన్స్: బురుజుపేటలో కొలువైన కనక మహాలక్ష్మికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు జరిగే ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. భక్తులు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నంబర్ 060810011006681 టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081కు ఆన్‌లైన్ పేమెంట్ చేసి, పేరు, గోత్రం తెలిపితే వారి పేరిట పూజ చేస్తారు.

రెపరెపలాడిన ఎర్రజెండా



సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణను సత్కరిస్తున్న మహిళా సంక్షేమ సంఘ ప్రతినిధులు



సింహాచలం ఆర్టీసీ డిపో వద్ద జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ నేతలు



సబ్బవరంలో నినాదాలు చేస్తున్న నాయకులు

సింహాచలం: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని సోమవారం పెందుర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మేడేలో భాగంగా ఎర్ర జెండా ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల సాధన, చట్టాల రక్షణకు ఐక్య పోరాటాలే శరణ్యమని నాయకులు పిలుపునిచ్చారు.

➤ సింహాచలం ఆర్టీసీ డిపో వద్ద డిపో ఎస్‌ఎబ్ల్యూఎఫ్ కమిటీ నిర్వహించిన కార్యక్రమంలో సిటు గోపాలపట్నం అధ్యక్షుడు బి.వెంకట్రావు జెండా కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి ఈవీఎన్ రాజు, అధ్యక్షుడు కేజేపీరావు, క్యాషియర్ ఎన్.రాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు కేఆర్.కుమార్, ఎస్‌పీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీలో..

పరవాడ: వాడచీపురుపల్లి ముఠావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో సీఐటీయూ నాయకుడు చీపురుపల్లి ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా మే డే వేడుకలు

➤ దీపాంజలినగర్ ఆటో స్టాండ్ వద్ద చిట్టిబాబు, పరవాడ సినిమా హాలు కూడలిలో కస్నూరి నాయుడు జెండాను ఆవిష్కరించారు. పరవాడ సంతబయలులో పైల అప్పారావు సీఐటీయూ జెండాను ఎగురవేశారు.

➤ మండల పరిషత్ కూడలిలో ఐద్వా మండల కార్యదర్శి పి.మాణిక్యం, ఫార్మాసిటీలో విజయశ్రీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.మల్లేశ్వరరావు జెండా ఆవిష్కరించారు.

➤ సింహాద్రి జంక్షన్ వద్ద ఎస్.అప్పారావు, ఎస్‌ఈజెడ్ కూడలి వద్ద శ్రీను సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. నాలుగు లేబర్స్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ప్రజా వ్యతిరేక బీజేపీని గద్దె దింపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

సబ్బవరం: సబ్బవరంలోని శ్రీదుర్గమాంబ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ మండల నాయకురాలు ఉప్పాడ సత్యవతియాధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పూడి అప్పలనాయుడు, ఉప్పాడ సత్యవతి ఎర్రజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి గొంప ముత్యాలనాయుడు, జిల్లా కార్యదర్శి గొంతిన చంటి,ఏలూరి శ్రీను,చిన్నారావు,గోపి సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఫార్మాసిటీలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు

జ్యూట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో..

సింహాచలం: పెందుర్తిలోని సరస్వతి జ్యూట్ క్రియేషన్స్, మాతా మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాల్గొన్న సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణతో పాటు 96వవార్డు కార్పొరేటర్ పీలా శ్రీను మహిళా కార్మికులను సత్కరించారు. వారికి ఆహార ధాన్యాలు అందజేశారు. ఏ సంస్థ అభివృద్ధి చెందాలన్నా అది కార్మికుల వల్లే సాధ్యమని ఈ సందర్భంగా మావూరి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గొర్లె సునీత, సంఘం ప్రతినిధులు వి.నవీన్‌కుమార్, సీత, ఉమా, కళ్యాతి, శ్రీదేవి, త్రివేణి, వరలక్ష్మి, గీత పాల్గొన్నారు.

విశేషంగా వెంకన్న రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న అర్చకుడు రామానుజమ్ తదితరులు



కోలాటం ఆడుతున్న మహిళలు

సింహాచలం: పెందుర్తి వెంకటాద్రిపై వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా నాలుగోరోజు సోమవారం స్వామివారి రథోత్సవం విశేషంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ ఉత్సవ మూర్తులు వెంకన్న, శ్రీదేవి,భూదేవిలను రథంపై అధిష్టింపజేశారు. తప్పెటగుళ్లు, చెక్క భజనలు, కోలాటాలు, గోవిందనామస్మరణ మధ్య సప్తగిరి నగర్‌లోని అలివేలు మంగమ్మ ఆలయం వరకు రథోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రథోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ఆనందభరితులయ్యారు. ఆలయ అర్చకుడు రామానుజమ్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

పీవీజీ రాజుకు నివాళి



పీవీజీ రాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దేవస్థానం ఉద్యోగులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త, దివంగత పీవీజీ రాజు 99వ జయంతిని శ్రీకృష్ణాపురంలోని గోశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోశాలలో ఉన్న పీవీజీ రాజు విగ్రహానికి దేవస్థానం ఏఈ రాంబాబు, ఏఈవో ఆనంద్‌కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. దేవస్థానం అభివృద్ధికి పీవీజీ రాజు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈ హరి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం: ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు స్వర్ణ తులసీ దళార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. 108 స్వర్ణ తులసీ దళాలతో స్వామికి అష్టోత్తరశతనామావళి పూజ చేశారు. దేవస్థానం పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు పూజ నిర్వహించారు.

➤ శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం గరుడసేవ విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని గరుడవాహనంపై స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని అధిష్టింపజేసి అష్టోత్తరశతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు.



గరుడసేవ నిర్వహిస్తున్న అర్చకులు

పెందుర్తిలో పుర్రె కలకలం



పెందుర్తి రోడ్డులో డివైడర్‌పై ఉన్న పుర్రె

సింహాచలం: పెందుర్తి కూడలికి సమీపంలో విశాఖ నగరానికి వెళ్లే బీఆర్‌టీఎస్ మార్గంలో సోమవారం రాత్రి పుర్రె కనిపించడంతో స్థానికులు బెంబేలెత్తారు. ప్రధాన రహదారి డివైడర్‌పై ఉన్న పుర్రెను చూసిన వాహనదారులు, స్థానికులు భయభ్రాంతులు చెందారు. వెంటనే విషయాన్ని పెందుర్తి పోలీసులకు తెలిపారు. అది మనిషి పుర్రెగానే భావిస్తున్నారు. కాగా గడిచిన ఆదివారం పెందుర్తి మరిడిమాంబ పండగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో వేషాలు వేయడానికి వచ్చినవారు ఈ పుర్రె తీసుకొచ్చి ఉంటారా అని భావిస్తున్నారు.

కళాసేవకుడు నారాయణరావుకు స్వర నివాళి



నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు, కళాకారులు

తాటిచెట్లపాలెం: వైశాఖి మ్యూజికల్ ఎంటర్‌టైనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, గాయకుడు, లెక్చరర్ వీరగంట నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో స్వర నీరాజనం పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి విశాఖ కళా సంఘాల గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు, ఏసీటీవో నాగేశ్వరావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు కళాకారులు, గాయకులు సినీ గీతాలు పాడి అలరించారు. పలువురు వక్తలు నారాయణరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళారంగ ప్రతినిధులు సిహెచ్.సత్యనారాయణ, చెన్నా తిరుమలరావు, ఫణిస్వామి, ఎంవీ రాజశేఖర్, సన్ మూర్తి, వెంకటేష్ మాస్టర్, ఉషా చీరాల, వి.సుశీల, వంశీకృష్ణ, శరత్ చంద్ర, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఆదర్శం జేసీఐ



మాట్లాడుతున్న జేసీఐ నూతన అధ్యక్షురాలు రోహితా ఆర్జీ

తాటిచెట్లపాలెం: సేవా కార్యక్రమాల నిర్వహణలో జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్(జేసీఐ) సంస్థ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని సంస్థ నూతన అధ్యక్షురాలు రోహితా ఆర్జీ తెలిపారు. రైల్వే న్యూకాలనీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సోమవారం సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త కార్యవర్గం ఏడాది పాటు కొనసాగుతుందని చెప్పారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి గల యువత జేసీఐలో చేరడానికి ముందుకొస్తున్నారన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ జోన్ కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ జేసీఐ ఆధ్వర్యంలో ఏటా పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ వ్యాపారాల ద్వారా కోటి రూపాయల ఫండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. పలు అంశాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేసీఐ జోన్ ఉపాధ్యక్షుడు జీఎస్ఎన్ వర్మ, ప్రత్యేక అతిథి రాజేష్‌కుమార్, కార్యదర్శి సింధుజా, కోశాధికారి శివ, కృష్ణకుమారి, సభ్యులు పాల్గొన్నారు.

14న క్రీస్తు రక్షకుని యాత్రా మహోత్సవం

డాబాగార్డెన్స్: జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రంలో ఈ నెల 14న క్రీస్తు రక్షకుని యాత్రా మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆర్‌సీఎం విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ మల్లవరపు ప్రకాష్ తెలిపారు. సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాల సమీపాన గల పునీత ఆంథోనీ దేవాలయం ఆవరణ బిషప్ హౌస్‌లో కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986 నుంచి ఈ పండగ ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ నెల 5 నుంచి 13 వరకు ప్రతి రోజూ సాయంత్రం 5 గంటలకు దివ్యబలిపూజ జరుగుతుందని చెప్పారు. పూజా కార్యక్రమాలను ఉత్తరాంధ్ర జిల్లాలోని చర్చ్ ఫాదర్లు నిర్వహిస్తారని తెలిపారు. పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణ కర్తలు, రక్షణగిరి పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్, 12న గుంటూరు బిషప్ చిన్నబత్తిన భాగయ్య, 13న విశాఖ అగ్రపీఠాధిపతి మల్లవరపు ప్రకాష్, 14న కార్డినల్ హైదరాబాద్ అగ్రపీఠాధిపతి ఆంథోనీ పూల ప్రత్యేక దివ్యబలిపూజ నిర్వహించనున్నారని చెప్పారు. మహోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి విశ్వాసులు పాల్గొంటున్నారని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి భోజన సదుపాయాలు కల్పించనున్నట్టు చెప్పారు.

సమస్యలు పరిష్కంచడానికే గడప గడపకు..

ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్



మామిడివానిపాలెంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ కుటుంబానికి అండగా నిలిచారని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కన్నూరు, మామిడివానిపాలెం గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ నవరత్నాల్లో ఒక్కో కుటుంబానికి రూ. లక్ష నుంచి రూ.6 లక్షల లబ్ధి పొందిన ప్రజలు ఉన్నారంటే అతియోశక్తి కాదన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసిందని చెప్పారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు రూ.55 లక్షల వ్యయంతో నిర్మించనున్న మంచినీటి పథకానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి, ఎంపీటీసీ గొల్లవిల్లి శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు, ఎంపీడీవో వి.హేమసుందరావు, ఈవోఆర్డీ పద్మజ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయలక్ష్మి, ఏపీఎం కనకమ్మ, హౌసింగ్ ఏఈ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, పెందుర్తి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



బాలికలకు కేక్ తినిపిస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

సింహాచలం: వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం పెందుర్తిలో ఘనంగా నిర్వహించారు. తాండ్రపాపారాయుడు కల్యాణ మండపంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, పార్టీ రాష్ట్ర నాయకుడు బైలపూడి భగవాన్ జయరామ్, 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవి సాంబ, పీఏసీఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, పార్టీ నాయకులు ఉప్పిలి కనకరాజు, ఆదిరెడ్డి మురళి, దాసరి సత్తిబాబు, గొర్లె రామునాయుడు, మెంటి మహేష్, కొటాన రాము, కిల్లి అప్పారావు, బంగారు నాయుడు, చిప్పల చందు, కొండబాబు, వరంబాబు, మాధవరావు పాల్గొన్నారు.

➤ వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం 95వవార్డు సుజాతనగర్‌లోని కార్ బాలికల సంరక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ ముమ్మన దేముడు బాలికల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 95వవార్డు నాయకులు అత్తిలి నాగేంద్రకుమార్, స్కేటింగ్ మురళి, సదాశివుని రవితేజ, కొతపల్లి అప్పలరాజు, కె.వి.ఆర్.లక్ష్మి, ప్రసన్న, కె.మాధవి పాల్గొన్నారు.

కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన

పరవాడ: అచ్యుతాపురంలో ఇటీవల జరిగిన రెండో రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో 11 మంది పాల్గొని పతకాలు సాధించారు. ఎన్టీపీసీకి చెందిన సమీక్షా సాహు, కె.కె. వైష్ణవి, టి.సుమశ్రీ, టి.భవ్యశ్రీలు రెండేసి సిల్వర్ పతకాలు, బి.తేజస్విని కాంస్యం, పి.అజేయ్‌కుమార్ బంగారు, రెండు సిల్వర్ పతకాలను సాధించారు. ఆశ్విని అనీష్ బంగారు పతకంతో పాటు కాంస్య పతకం, కె.కె.ఎస్.సాత్విక్ బంగారు, సిల్వరు, కాంస్య పతకాలు సాధించగా ఎస్. ఖ్యాతినాథ్ రెండు బంగారు పతకాలు, కాంస్య పతకం సాధించారు. వి.వర్షిత్ రెండు బంగారు, సిల్వరు పతకం, ఆదిదేవ్ అనీష్ సిల్వర్ పతకాలను కైవసం చేసుకున్నారు. వీరంతా ఆగస్టులో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొవడానికి అర్హత సాధించారని కోచ్ జి.పుష్పారావు చెప్పారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులతో కోచ్ పుష్పారావు

దుర్గమాంబ ఉత్సవానికి భారీ ఏర్పాట్లు



దుర్గమాంబ అమ్మవారు



విద్యుత్ దీపాల వెలుగులో దుర్గమాంబ ఆలయం

సబ్బవరం: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి, సబ్బవరం ప్రజల ఆరాధ్య దైవం దుర్గమాంబ అమ్మవారి అనుపు మహోత్సవాన్ని మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేకువజాము నుంచి దూప, దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

ఉక్కు ఉద్యమం మరింత ఉధృతం

కూర్మన్నపాలెం: భావితరాలను అంధకారంలోకి నెట్టే ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉక్కు ఉద్యమం మే డే స్ఫూర్తితో మరింత ఉధృతం కానుందని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 809వ రోజుకు చేరుకున్నాయి, ఈ దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని, సంఘీభావం తెలిపారు. ముందుగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉక్కు ఉద్యమం కోసం కోసం ప్రాణత్యాగాలు చేసిన కార్మికులను స్మరించి, నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ కార్మిక శక్తికి ఎటువంటి నియంతైనా దిగి రావాల్సిందేనన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వ పెద్దలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.